## ECO FRIENDLY GANESH IDOL

We 50 volunteers of NSS in URCET proudly took part in making eco-friendly Ganesh idol for 2 days. We distributed 1000 idols to our beloved chairman, director and principal of our college and staff members and remaining of these were given to students and nearby village people Pottipadu and Telaprolu village.. For the active participation of us, our honourable director, chairman and principal of our college appreciated and encouraged us to involve in other such campaigns




USHARAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
AUTONOMOUS
On NH-16, Telaprolu, Near Gannavaram, Krishna District - 521109.
PH: 99497 12255, www.usharama.edu.in


USHARAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY

ఆంధ్రప్రభ

# పర్యావరణ పరిరక్షణకు.. మట్టి గణపతులే మేలు..: రాజశేఖర్

**ఉంగుటూరు,సెప్టెంబరు 17(ప్రభన్యూస్):** పరావరణ పరిరక్షణకు మట్టిగణపతులకు చేసి పూజించడం మేలని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజశేకరరావు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ ,విద్యార్థులు ఎంతో కష్టపడి 1000 మట్టి విగ్రహాలను తయారు చేసి మండలంలోని తేలప్రోలు,పొట్టిపాడు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలు మనుషులపై, వాతావరణంపై ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపవని తెలియజేశారు. పండుగల సమయాల్లో సంస్కృతి,సాంప్రదాయాలతో పాటుగా సామాజిక భాద్యత మరువకూడదన్నారు. పరావరణానికి ముప్పుకలిగించే వాటిని దూరం పెట్టాని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీవికెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ నీరు,చెట్టు,పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగం అన్నారు. ప్రకృతిలో లభించే సహజ సిద్ధ సామాగ్రితోనే పండుగలు జరుపుకోవాలన్నారు. వినాయక చవితిలో కాలుష్యానికి కారణమయ్యే విగ్రహాలను వాడకుండా మట్టి విగ్రహాలను వాడాలని సూచించారు. మట్టి విగ్రహాలను తయారు చేసి ప్రజలకు పంచి పర్యావరణం పట్ల మానవ బాద్యతను మరో సారి గుర్తు చేసిన విద్యార్థినీ,విద్యార్థులను వారు అభినందించారు.

18/09/2023 | Krishna | Page : 12
Source : https://epaper.prabhanews.com/

కృష్ణా
● పెనమలూరు ● గన్నవరం
ఆంధ్రజ్యోతి
సోమవారం
18 సెప్టెంబరు 2023
www.andhrajyothy.com

**ఉంగుటూరు** : వినాయకచవితి పూజకు పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలనే ప్రతి ఒక్కరూ వినియోగించాలని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కె.రాజ శేఖరరావు అన్నారు. కళాశాలకుచెందిన సుమారు 50మంది విద్యార్థులు రెండురోజులపాటు ఎంతో శ్రమించి తయారు చేసిన వెయ్యి మట్టి గణపతి విగ్రహాలను ఆదివారం పొట్టిపాడు, తేలప్రోలు గ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.